ESHAGNA
ఛానల్‌కి సంబంధించిన Pvt Ltd ( Broadcasting ),
MSME , Trademark , Food License (Fssai) ,
ISI License , RNI , Trust (12A-80G),
రిజిస్ట్రేషన్ చేయబడును
RTMP సర్వర్ KEY, E పేపర్ వెబ్సైట్,
న్యూస్ వెబ్సైట్ చేయబడును.

Registered No : APTEL/25/A1201

# గాయత్రి వార్తలు

జాతీయ తెలుగు దిన పత్రిక



విలేకరులు కావలెను
గాయత్రి వార్తలు జాతీయ తెలుగు దినపత్రికలో ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని నియోజకవర్గ, మండల కేంద్రాలలో పనిచేయుటకు ఆసక్తి గల విలేకరులు కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
యం. నాగేశ్వర రావు
ఎడిటర్ గాయత్రి వార్తలు
సెల్: 73860 45673

PUBLISHED FROM : DELHI - MAHARASHTRA - ANDHRA PRADESH - TELANGANA - KARNATAKA - TAMILANADU - GOA - LOCKNOW - EDITOR : M. NAGESWARARAO

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్ ఆదివారం 30-11-2025 సంపుటి : 1 సంచిక :164 ఎడిటర్ : యం నాగేశ్వరరావు పేజీలు : 4 వెల రు : 2/-

## పట్టాలపై పనిచేస్తున్న వారిపైకి దూసుకెళ్లిన రైలు.. 11 మంది దుర్మరణం



పట్టాలపై పనిచేస్తున్న వారిపైకి రైలు దూసుకెళ్లడంతో 11 మంది కార్మికులు దుర్మరణం చెందగా.. మరో ఇద్దరికి తీవ్రగాయాలయ్యాయి.

పట్టాలపై పనిచేస్తున్న వారిపైకి రైలు దూసుకెళ్లడంతో 11 మంది మిగతా 2లో

## భారత్‌కు వస్తున్న పుతిన్... పర్యటన తేదీలు ఖరారు

డిసెంబర్ 4, 5 తేదీల్లో భారత్‌లో పర్యటించనున్న పుతిన్

వార్షిక శిఖరాగ్ర సమావేశంలో పాల్గొననున్న రష్యా అధ్యక్షుడు

ప్రధాని మోదీతో ద్వైపాక్షిక సంబంధాలపై చర్చలు

పుతిన్‌కు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రత్యేక విందు



రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ భారత పర్యటన ఖరారైంది. 23వ భారత్-రష్యా వార్షిక శిఖరాగ్ర సమావేశంలో పాల్గొనేందుకు ఆయన డిసెంబర్ 4, 5 తేదీల్లో భారతదేశంలో మిగతా 2లో

## ఆ దేశాల నుంచి అమెరికాకు వలసల బంద్

వైట్ హౌస్ సమీపంలో కాల్పుల నేపథ్యంలో వలసలపై ట్రంప్ కీలక నిర్ణయం

'థర్డ్ వరల్డ్' దేశాల నుంచి వలసలను శాశ్వతంగా నిలిపివేస్తున్నట్టు ప్రకటన

బైడెన్ ప్రభుత్వ వలస విధానాలపై తీవ్ర విమర్శలు చేసిన ట్రంప్



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వలస విధానంపై సంచలన నిర్ణయం తీసుకున్నారు. వైట్ హౌస్ సమీపంలో ఆఫ్ఘనిస్థాన్‌కు చెందిన ఓ వలసదారుడు ఇద్దరు నేషనల్ గార్డ్ సభ్యులపై మిగతా 2లో

## టీడీపీ అంటే తెలుగు దండుపాళ్యం




- తెలుగుదేశం పార్టీ(టీడీపీ) తెలుగు దండుపాళ్యం పార్టీగా మారిందని, ఇందుకు మంత్రి సంధ్యారాణి పీఏ సతీష్ చేసిన నిర్వాకమే నిదర్శనమని వైఎస్సార్ మహిళా విభాగం అధ్యక్షురాలు వరుదు కళ్యాణి ఎద్దేవా చేశారు.
- సంధ్యారాణి పీఏ సతీష్ ఒక మహిళను పక్కలోకి రావాలని వేధించాడని, ఆమె నుంచి ఉద్యోగం కోసం డబ్బులు తీసుకున్నాడని ఆరోపించారు.
- బాధితురాలు డబ్బులు తిరిగి ఇవ్వాలని అడిగితే ఆమెను మిగతా టీడీపీ నేతల పక్కన పడుకోమంటున్నాడని, ఆమెను వేధించిన పీఏకు మంత్రి సంధ్యారాణి కొమ్ము కాస్తున్నారని కళ్యాణి ఆరోపించారు.

## దళారులతో కుమ్మక్కై అన్నదాతల నోట్లో

# మట్టికొడుతున్నారు

**రైతుల పరిస్థితి అగమ్యగోచరం**

**సీఎం చంద్రబాబుపై నిప్పులు చెరిగిన వైఎస్ జగన్**

**అప్పట్లో ప్రత్యేక రైళ్ల ద్వారా ఎగుమతి చేశాం**

**ఇప్పుడు రూ.2 వేలకు కూడా కొనేవారు కరువయ్యారు..**

**ఉచిత పంటల బీమా హుష్ కాకి**

మా హయాంలో టన్ను అరటి రూ.25 వేల నుంచి రూ.32 వేల వరకు అమ్ముకోగలిగారు

పెట్టుబడి సాయం రెండేళ్లలో రూ.40 వేలకు గాను రూ.10 వేలు ఇచ్చి.. రూ.30 వేలు ఎగ్గొట్టారు

ఇన్‌పుట్ సబ్సిడీ రూ. 1,100 కోట్లు ఎగ్గొట్టారు.. ఏ పంటకూ గిట్టుబాటు ధర లేదు

ఉల్లి క్వింటా రూ.1,200తో కొంటామన్నారు.. ఎక్కడ కొన్నారు?

ప్రజలకు, రైతులకు నష్టం జరుగుతోందంటే డ్రామాలు, డైవర్షన్ పాలిటిక్స్ చేయడం చంద్రబాబుకు అలవాటే. వెంటనే ఏకంగా 10 వేల మంది రైతులతో ఫోన్‌లో మాట్లాడానంటాడు.

అన్నీ చేసేస్తాం అంటాడు. కానీ, ఏదీ చేయడు.

క్వింటా ఉల్లి రూ.1,200కు కొంటామన్నారు.

ఆ తర్వాత ఉల్లి రైతులకు హెక్టార్‌కు రూ.50 వేలు ఇస్తా మన్నారు.అదీ లేదు.

ఇదీ లేదు.. ఏదీ లేదు. వాటన్నింటి నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకు టాపిక్ డైవర్షన్.

ఈ ప్రాంతంలో 600 టన్నుల ఇంటిగ్రేటెడ్ బనానా కోల్డ్ స్టోరేజీను 2024 మార్చిలో నేను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రారంభించాను.

చంద్రబాబు ప్రభుత్వం వచ్చి ఇప్పటికి 18 నెలలైంది.



**చంద్రబాబు ప్రభుత్వం వచ్చి ఇప్పటికి 18 నెలలైంది. కరెంటు ఖర్చులు ఎక్కువ అవుతాయని స్టోరేజీను నడపడం లేదు. ఇలా అయితే రైతులు ఎలా బతుకుతారు? చంద్రబాబు రైతులను ఏ విధంగా పట్టించుకుంటున్నాడో చెప్పేందుకు ఈ కోల్డ్ స్టోరేజీయే నిదర్శనం.**

ప్రజలకు, రైతులకు నష్టం జరుగుతోందంటే డ్రామాలు, డైవర్షన్ పాలిటిక్స్ చేయడం చంద్రబాబుకు అలవాటే. వెంటనే ఏకంగా 10 వేల మంది రైతులతో ఫోన్‌లో మాట్లాడానంటాడు. అన్నీ చేసేస్తాం అంటాడు. కానీ, ఏదీ చేయడు. క్వింటా ఉల్లి మిగతా 2లో

## ప్రాణ నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలి



- దిత్వా తుఫాను కారణంగా రాష్ట్రంలో ప్రాణ నష్టం జరగకుండా చూడాలని హోంమంత్రి అనిత అధికారులను ఆదేశించారు.
- తుఫాను నేపథ్యంలో విపత్తుల నిర్వహణ సంస్థ కార్యాలయంలో సమీక్షను నిర్వహించారు.
- సమీక్షంలో మంత్రి అనిత మాట్లాడుతూ తుఫాను తీవ్రతను ఎప్పటికప్పుడు అంచనా వేయాలన్నారు.

దిత్వా తుఫాను కారణంగా రాష్ట్రంలో ప్రాణ నష్టం జరగకుండా చూడాలని హోంమంత్రి అనిత అధికారులను ఆదేశించారు.తుఫాను నేపథ్యంలో విపత్తుల నిర్వహణ సంస్థ కార్యాలయంలో మిగతా 2లో

## హెల్త్ కార్డ్, పింఛన్లు సమస్యలను కూడా పరిష్కరిస్తున్నాం

**సాధ్యమైనంత త్వరగా భూసేకరణ చేపడతాం**

రాజధాని అమరావతి కోసం సాధ్యమైనంత త్వరగా భూసేకరణ చేపడతామని కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు.

ఏపీసీఆర్డీఏ అధికారులతో త్రిసభ్య కమిటీ సమావేశం అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశం ఆయన మాట్లాడారు.



రాజధాని అమరావతి కోసం సాధ్యమైనంత త్వరగా భూ సేకరణ చేపడతామని కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. ఏపీసీఆర్డీఏ అధికారులతో మిగతా 2లో

## వచ్చే డీజీపీల సదస్సు నాటికి నక్సలిజం నిర్మూలిస్తాం



మాదకద్రవ్యాల రవాణాపై ఉక్కుపాదం మోపాలని ఆదేశం

పీఎఫ్ఐపై నిషేధం కేంద్ర, రాష్ట్రాల సమన్వయానికి నిదర్శనం

నక్సలిజంపై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా కీలక వ్యాఖ్యలు చేశారు.

నక్సలిజంపై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా మిగతా 2లో

## చంద్రబాబు డైరెక్షన్‌లో

# అమరావతి మెగా సీరియల్

**అమరావతికి అసలైన విలన్ చంద్రబాబే.**

అమరావతిని అడ్డంపెట్టుకుని చంద్రబాబు దోచుకుంటున్నారంటూ వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు మండిపడ్డారు.

అడ్డగోలుగా భూదోపిడీ చేస్తూ వేల కోట్లు వెనుకేసుకుంటున్నారు.



అమరావతిని అడ్డంపెట్టుకుని చంద్రబాబు దోచుకుంటున్నారంటూ వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు మండిపడ్డారు. తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మిగతా 2లో

## పిల్లలకు అన్నం పెట్టలేని ప్రభుత్వం అవసరమా?



- అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూళ్లు అని డబ్బా కొట్టుకునే సీఎం రేవంత్ రెడ్డి ముందు ప్రభుత్వ పాఠశాలల పిల్లలకు పురుగులు లేని అన్నం పెట్టు అని మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు.
- ఈ మేరకు ఆయన శుక్రవారం ఎక్స్ వేదికగా ఆసిఫాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పిల్లలకు పురుగులన్నం పెట్టిన ఘటనపై స్పందించారు.

అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూళ్లు అని డబ్బా కొట్టుకునే మిగతా 2లో

## బీఆర్ఎస్ పార్టీ అత్యధిక

# స్థానాలు సాధించాలి

**సీఎం కాదు.. రియల్ ఎస్టేట్ ఏజెంట్‌లా రేవంత్**

**పాలమూరుకు రేవంత్ చేసింది శూన్యం**

**రానున్న రోజుల్లో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం**

ప్రజా ఆస్తులైన 9,300 ఎకరాల పారిశ్రామిక భూములను ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టే కుట్ర

పాలమూరు బిడ్డనని చెప్పుకోవడం తప్ప.. రేవంత్‌రెడ్డి ఇప్పటివరకు ఒక్క చుక్క నీరు ఇవ్వలేదు

చేరికల సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాలనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు

రేవంత్‌రెడ్డి ఒక సీఎంలా కాకుండా కేవలం రియల్ ఎస్టేట్ ఏజెంట్‌లా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.

తెలంగాణభవన్‌లో కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ ఆధ్వర్యంలో ఆ నియోజకవర్గానికి చెందిన పలువురు బీజేపీ, కాంగ్రెస్ పార్టీ నేతలు బీఆర్ఎస్‌లో చేరారు.

వారికి కేటీఆర్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

మొదట మూసీ భూములు, ఆ తర్వాత రీజినల్ రింగ్ రోడ్డు, సెంట్రల్ యూనివర్సిటీ భూములపై పడ్డ రేవంత్ దృష్టి.. ఇప్పుడు హైదరాబాద్‌లోని పారిశ్రామిక భూములను దోచుకోవడంపై పడిందని విమర్శించారు.

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాలనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రేవంత్‌రెడ్డి ఒక సీఎంలా కాకుండా కేవలం రియల్ ఎస్టేట్ ఏజెంట్‌లా వ్యవహరిస్తు న్నారని మండిపడ్డారు. మిగతా 2లో



**స్థానిక సర్పంచ్ ఎన్నికలలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ అత్యధిక స్థానాలు సాధించాలని తెలిపారు. అలాగే అత్యధిక స్థానాలు సాధించేలా తీసుకోవాల్సిన వ్యూహంపై మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డికి తగు సూచనలు, దిశానిర్దేశం చేశారు.**

## జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తా.. మంత్రి హామీ




- అనారోగ్యంతో హైదరాబాద్‌లో చికిత్స పొందుతున్న జగిత్యాల కు చెందిన రిపోర్టర్ మహమ్మద్ షఫీకి రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ రూ.50 వేల ఆర్థిక సాయం అందించి మరోసారి మంచి మనసును చాటుకున్నారు.
- జగిత్యాల ప్రెస్ క్లబ్‌లో జరిగిన కార్యక్రమంలో సహాయాన్ని అందజేసిన మంత్రి, పాత్రికేయులు తన ఎదుగుదలలో కీలక పాత్ర వహించారని గుర్తుచేశారు.



# అంచనాలను నిజం చేసింది

'కాంత' చిత్రానికి అద్భుతమైన స్పందన లభిస్తున్నదని, చాలా గ్యాప్ తర్వాత స్క్రీన్ మీద కనిపించడంతో అభిమానులు హ్యాపీగా ఫీలవుతున్నారని అన్నారు హీరో రానా. ఆయన దుల్కర్ సల్మాన్‌తో కలిసి నటించిన పీరియాడిక్ ఎంటర్‌టైనర్ 'కాంత' ఇటీవలే ప్రేక్షకుల ముందుకొచ్చింది. ఈ సందర్భంగా శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో రానా మాట్లాడారు. ఈ సినిమాలో దుల్కర్ సల్మాన్ కెరీర్ బెస్ట్ పర్‌ఫార్మెన్స్ కనబరిచారని, విజువల్స్, మ్యూజిక్‌లాంటి అంశాలు ఉన్నత ప్రమాణాలతో ఉన్నాయనే ప్రశంసలొస్తున్నాయని చెప్పారు. 'ఇండిపెండెంట్ ఆర్ట్ సినిమాలంటే నాకూ, దుల్కర్‌కు బాగా ఇష్టం. అందుకే ఈ సినిమాను సంయుక్తంగా నిర్మించాం. మా టీమ్ అందరి అంచనాలను నిజం చేసిన చిత్రమిది. ఇది ఏ నటుడి బయోపిక్ కాదు. 50 దశకం నాటి కథ కాబట్టి అప్పటి సినిమాల రిఫరెన్స్‌లను చూపించాం' అన్నారు. తనకు చిన్నప్పటి నుంచి పాత సినిమాలంటే ఇష్టమని, ఈ సినిమా కోసం సావిత్రి, శ్రీదేవి నటించిన చిత్రాల్ని చూశానని కథానాయిక భాగ్యశ్రీ బోర్సే చెప్పింది.

# త్రిశూలంతో రాముడిగా మహేశ్

"మహాభారతం, రామాయణం అంటే నాకు చిన్నప్పటి నుంచే ఎంతో ఇష్టం. ఈ సినిమా మొదలుపెట్టినప్పుడు రామాయణంలోని ఘట్టం తీస్తానని అసలు అనుకోలేదు. కానీ ఒక్కో సీన్ తీస్తున్న కొద్దీ నేలపై లేనట్టు, గాలిలో ఉన్నట్టు అనిపించింది" అని దర్శకధీరుడు ఎస్.ఎస్.రాజమౌళి అన్నారు. హైదరాబాదులో ఆర్ఎఫ్‌సీ లో జరిగిన భారీ ఈవెంట్‌లో ఆయన దర్శకత్వంలో, మహేశ్‌బాబు కథానాయకుడిగా రూపొందుతున్న పాన్‌వరల్డ్ మూవీకి "వారణాసి" పేరును అధికారికంగా ప్రకటించారు. గ్లింప్స్‌ను కూడా విడుదల చేశారు. అందులో మహేశ్ నంది మీద త్రిశూలాన్ని పట్టుకుని ఉగ్రరూపంలో కనిపించడం అభిమానుల్లో భారీ ఉత్సాహాన్ని రేకెత్తించింది.



### రాముడి వేషంలో మహేశ్ -రాజమౌళికి గూజ్‌బంప్స్

మొదటిసారి మహేశ్‌ను రాముడి లుక్‌లో ఫోటోషూట్ చేయించగా గూజ్‌బంప్స్ వచ్చాయని రాజమౌళి చెప్పారు. "మహేశ్ కృష్ణుడి వేషంలో బాగా ఉంటాడనుకున్నాం. కానీ రాముడిగా అతను అసాధారణంగా కనిపించాడు" అన్నారు. కె.ఎల్. నారాయణ నిర్మిస్తున్న ఈ చిత్రం ఫుల్ స్క్రీన్ IMAX ఫార్మాట్‌లో భారతదేశంలో తొలిసారి రూపొందుతోంది. "ఈ సినిమాలో ప్రతిదీ కొత్తగా ఉంటుంది. రాముడి సీక్వెన్స్ మాకు ఇద్దరికీ (నేను, మహేశ్) జీవితంలో నిలిచిపోయే ఘట్టం" అని రాజమౌళి అన్నారు.

### మహేశ్‌బాబు: "ఇది నా డ్రీమ్ ప్రాజెక్ట్"

ఈ సందర్భంగా మహేశ్‌బాబు మాట్లాడుతూ "ఈ స్టేజ్‌పై సాదాసీదాగా రావొద్దని రాజమౌళి చెప్పాడు. అందుకే ప్రత్యేకమైన కాస్ట్యూమ్ డిజైన్ చేశారు. ఈ గ్లింప్స్ చూసి నేనే షాక్ అయ్యానుదిమ్మతిరిగి మైండ్ బ్లాక్ అయింది. నాన్నగారు ఎప్పుడూ నేను పౌరాణిక పాత్రల్లో బాగా కనిపిస్తానని చెప్పేవారు. ఆ మాటను ఈ సినిమాలో నిజం చేశాను. ఇది నా డ్రీమ్ ప్రాజెక్ట్. ఈ సినిమా విడుదలైనప్పుడు మొత్తం భారతదేశం గర్విస్తుంది" అన్నారు.

### కళాకారులు సాంకేతిక నిపుణులు

కథానాయిక ప్రియాంక చోప్రా మాట్లాడుతూ ఈ స్థాయి దర్శకుడు, నటులతో కలిసి పని చేయడం అదృష్టమని పేర్కొన్నారు. అలాగే పృథ్వీరాజ్, సుకుమార్, ఎం.ఎం.కీరవాణి, రచయిత విజయేంద్రప్రసాద్ కూడా తమ అభిప్రాయాలు వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఇటీవల మరణించిన తెలంగాణ ప్రజాకవి అందెశ్రీకి చిత్రబృందం నివాళులు అర్పించింది.



# తర్వాత సినిమా బోయపాటితో?

అల్లు అర్జున్ ప్రస్తుతం అట్లీ దర్శకత్వంలో పాన్ ఇండియా సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. ఈ సినిమా షూటింగ్ అనుకున్న దానికంటే ముందే పూర్తి కానున్నదని సమాచారం. మరి ఈ సినిమా తర్వాత బన్నీ ఎవరితో చేస్తారు? అనేది ఇప్పుడు ఫిల్మ్ వర్గాల్లో చర్చనీయాంశమైంది. ఇప్పటికే కొంతమంది దర్శకులతో బన్నీ సంప్రదింపులు కూడా మొదలుపెట్టినట్టు సమాచారం. ఆ వరుసలో బోయపాటి శ్రీను ముందున్నట్టు తెలిసింది. అట్లీ సినిమా తర్వాత అల్లు అర్జున్ నటించేది బోయపాటి దర్శకత్వంలోనే అని ఆయన సన్నిహిత వర్గాలు చెబుతున్నాయి. అల్లు అర్జున్, బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో 'సరైనోడు' సినిమా వచ్చింది. అప్పటివరకూ బన్నీ కెరీర్‌లో అదే పెద్ద హిట్. ఆ సినిమాకు సీక్వెల్ కూడా ఉంటుందని అప్పట్లో టాక్ నడిచింది. కానీ బన్నీ, బోయపాటి ఎవరి ప్రాజెక్టుల్లో వాళ్లు బిజీ అయిపోయారు. ప్రస్తుతం బోయపాటి 'అఖండ 2' వచ్చే నెలలో వచ్చేస్తున్నది. ఆ సినిమా తర్వాత ఆయన బన్నీ కథపైనే కసరత్తులు మొదలుపెడతారట. ఈలోపు అట్లీ సినిమా పూర్తి చేసి, ఏ మాత్రం ఆలస్యం చేయకుండా కొత్త సినిమా షూట్‌లోకి బన్నీ ఎంట్రీ ఇస్తారని అంతరంగిక వర్గాల సమాచారం.



# సంగీత్ శోభన్ ట్రెండీ లవ్‌స్టోరీ

సంగీత్‌శోభన్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం శనివారం హైదరాబాద్‌లో పూజా కార్యక్రమాలతో లాంఛనంగా ప్రారంభమైంది. పల్నాటి సూర్యప్రతాప్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని ధీరజ్ మొగిలినేని, గిరిబాబు వల్లభనేని నిర్మిస్తున్నారు. ట్రెండీ లవ్‌స్టోరీతో ఈ సినిమాను తెరకెక్కించబోతున్నామని, 'ది గర్ల్‌ఫ్రెండ్'తో ఇటీవలే మంచి విజయాన్ని అందుకున్న నిర్మాత ధీరజ్ మొగిలినేని నిర్మిస్తున్న మూడో చిత్రమిదని, మరిన్ని వివరాలను త్వరలో వెల్లడిస్తామని మేకర్స్ తెలిపారు. ఈ చిత్రానికి నిర్మాణ సంస్థ: ధీరజ్ మొగిలినేని ఎంటర్‌టైన్‌మెంట్, రచన: లక్ష్మీభూపాల్, దర్శకత్వం: పల్నాటి సూర్యప్రతాప్.

# పూల వ్యాపారే నిర్మాత.. ఆశ్చర్యపోయాను: అర్జున్



యాక్షన్ కింగ్ అర్జున్, నటి ఐశ్వర్య రాజేశ్ కలిసి నటించిన చిత్రం 'మఫ్టీ పోలీస్' . దినేశ్ లక్ష్మణన్ దర్శకత్వం వహించారు. తాజాగా ట్రైలర్‌ను విడుదల చేశారు. ఈ మిస్టరీ థ్రిల్లర్ మూవీ ఈ నెల 21న రిలీజ్ కానుంది. జీఎస్ ఆర్ట్స్ పతాకంపై అరుళ్‌కుమార్ నిర్మించిన ఈ చిత్రం పాన్ ఇండియా రేంజ్‌లో తమిళం, తెలుగు, కన్నడం, మలయాళం భాషల్లో విడుదల కానుంది. ఈ చిత్ర నిర్మాత కోయంబత్తూర్‌కు చెందిన పూల వ్యాపారి కావడం విశేషం. ఈ మూవీలో నటించిన ఐశ్వర్య రాజేశ్ మాట్లాడుతూ ఒక యధార్థ సంఘటన ఆధారంగా తెరకెక్కిన ఈ చిత్ర కథను దర్శకుడు చెప్పినప్పుడే తన ఒళ్లు జలదరించిందన్నారు. ఈ చిత్రం ప్రేక్షకులకు మంచి అవగాహన కలిగించేవిధంగా ఉంటుందన్నారు. ఇలాంటి యధార్థ సంఘటనతో చిత్రాన్ని తెరకెక్కించిన దర్శకుడికి ధన్యవాదాలు తెలిపారు. నటుడు అర్జున్ నిజంగానే జెంటిల్‌మెన్ అని పేర్కొన్నారు. ఆయనతో కలిసి నటించడం మంచి అనుభవంగా పేర్కొన్నారు. ఈ చిత్రంలో తాను రెండు ఫైట్స్‌లో నటించినట్లు చెప్పారు.